# పెన్ పవర్

ఉభయ గోదావరి

కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు






## చేబ్రోలు గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### చేబ్రోలు గ్రామాన్ని దత్తత తీసుకున్న కలెక్టర్ వెట్రి సెల్వి

**ఉంగుటూరు, పెన్ పవర్ జూలై 19:** స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద మూడో శనివారం ఉదయం ఉంగుటూరు మండలంలోని చేబ్రోలు, నారాయణపురం గ్రామపంచా యతీలను జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి ఆకస్మికంగా సందర్శించారు పర్యటన ప్రారంభంలో చేబ్రోలు 190 కోడ్ అంగన్వాడి కేంద్రంను ఆమె పరిశీలించారు. చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించి, వారికి అందుతున్న వసతులపై స్వయంగా సమీక్ష నిర్వహించారు. గోడలపై ఆకర్షణీయమైన గ్రీనరీ పెయింటింగ్స్, పోషణ వాటికలో మునగ మొక్కలు పెంచేలా సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల ఆధార్ లింకింగ్, ముఖ్య ఆహార సరఫరా, హాజరు వివరాలపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉర్దూ పాఠశాలలో ప్రహరీ గోడలు లేని సమస్యను గుర్తించి, వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి పారిశు ధ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేబ్రోలు గ్రామాన్ని తానే స్వయంగా దత్తత తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రకటించడం విశేషం. స్థానిక సర్పంచ్ లక్ష్మి సునీత, పారిశుధ్య కార్యదర్శి శ్రీనివాస్, పారిశుధ్య సిబ్బందిని ఆమె ప్రశంసించారు. గ్రామ శుభ్రత కోసం శ్రమిస్తున్న 14 మంది పారిశుధ్య కార్మికులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. వారితో కలిసి తేనీరు సేవించడమూ ఆమె తలపెట్టిన వినూత్న ప్రచారం భాగమైంది. ఈ సందర్భంగా ఆమె నారాయణపురం గ్రామానికి చేరుకుని శిధిలావస్థలో ఉన్న వంతెనను పరిశీలించి, దాని బదులు తాత్కాలిక వంతెన నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడి ప్రాథమిక సహకార సంఘంలో ఎరువుల స్టాక్, అమ్మకాలు తదితర అంశాలను కూడా ఆమె సమీక్షించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పంచాయతీ అధికారి రమాదేవి, ఎంపీడీవో జి.ఆర్. మనోజ్, ఇంచార్జి తహసీల్దారు పూర్ణచంద్ర ప్రసాద్, ఐసిడిఎస్ సీడీపీవో సునీల్ రాజ్ శేఖర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎపిసోడ్ - 4

పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

# కంచె చేను మేస్తే...!

## బాధితులకు బాసటగా ఉండాల్సిన అధికారులే, బడా నేతల చేతిలో బానిసలుగా?

## ధర్మం వహించాల్సిన వ్యవస్థే అన్యాయానికి అండగా నిలుస్తుందా?

## జిల్లా అధికారులు... తప్పించుకుని తిరుగుతున్న ధన్యులు

## ఏఈ ద్విపాత్రాభినయం... బాధితులు కలవరపాటు



**స్టేట్ బ్యూరో పెన్ పవర్**
**ద్వారకాతిరుమల/ఏలూరు, జులై 19:** ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం చెరువులో ఇటీవల చోటుచేసుకున్న తవ్వకాలకు సంబంధించి ఇప్పటికీ నానాటికీ వివాదాలు తీవ్రమవుతున్నాయి. ఈ తవ్వకాల వెనుక ఉన్న అసలు దుష్టచతుష్టయం ఎవరు? అనేది ప్రజల మదిలో పెద్ద ప్రశ్నగా మారింది. చట్టపరంగా అనుమతులు లేకుండానే, ప్రభుత్వం నిర్దేశించిన ప్రక్రియలను తప్పుదోవ పట్టించి, అర్హులైన వారిని తొక్కిస్తూ... లక్ష్మీపురం చెరువు మట్టిని లక్షల రూపాయల విలువైన గ్రావెల్‌గా మార్చి, నిబంధనలకూ న్యాయానికీ విరుద్ధంగా తరలిస్తున్న వ్యవహారం ప్రజల ఆవేదనకు దారి తీస్తోంది.

### బాధితులకు బాసటగా ఉండాల్సిన వారే బెదిరింపులకు దిగారా?

చెరువుగట్టు వెంబడి సుదీర్ఘకాలంగా నివసిస్తూ వస్తున్న ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 12 మంది కుటుంబాలకు గడువులేమీ ఇవ్వకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా వారం రోజుల్లో ఖాళీ చేయాలంటూ అధికారులు జారీ చేసిన నోటీసులు కలకలం రేపుతున్నాయి. కానీ సమస్య ఇక్కడ ముగియదు. బాధితులకు ధైర్యం చెప్పాల్సిన నదీ అభివృద్ధి శాఖ అధికారులు ప్రజాపక్షపాతంతో వ్యవహరించాల్సిన వర్షాభివృద్ధి శాఖ సహాయ ఇంజినీర్ (ఏఈ) పామర్తి సతీష్ మాత్రం నేరుగా తవ్వకాలకు ఆదేశాలు ఇస్తూ, తనే గనుల అధికారి అన్న రీతిలో ప్రవర్తిస్తున్నట్లు పలు స్థానిక వర్గాల ఆరోపణలు.

### కమ్యూనికేషన్ లోపమా? అసలు కుట్రనా?

ఇరిగేషన్ డిఈ సీతారాం మాత్రం “తవ్వకాలు నిలిపేశాం” అని చెబుతున్న తరుణంలో, ఆయనే శాఖకు చెందిన ఏఈ పామర్తి సతీష్ మాత్రం ఫీల్డ్‌లో ఉండి తవ్వకాలను వేగంగా కొనసాగిస్తుండటం గమనార్హం. ఇది అధికార కమ్యూనికేషన్ లోపమా? లేక ఎవరెవరో తొలగించాల్సిన బాధితుల జాబితా ముందుగా సిద్ధం చేసుకుని, అప్పుడే అనుమతులు తెచ్చి అక్రమ తవ్వకాలు ప్రారంభించారా? అనేది గాఢమైన అనుమానానికి తావిస్తోంది.

### ప్రభుత్వ ఆదాయానికి గండి..?

గ్రావెల్ తవ్వకాల్లో పాలుపంచుకుంటున్న అధికారుల, బడా నేతల పొత్తు ప్రభుత్వానికి రావలసిన కోట్లాది ఆదాయాన్ని మూటగట్టించేందుకు ముఠా స్థాయిలో పని చేస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం ప్రాజెక్టు పర్యవేక్షణ లోపం కాదు... ప్రజల జీవితాలతో కూడిన ఆత్మగౌరవాన్ని తుంగలో తొక్కే వ్యవస్థాపక వైఫల్యం. కంచె మేస్తే చేను మేస్తుందన్న సామెతను తేటతెల్లంగా ధృవీకరించే ఉదాహరణ.

### ప్రజల ప్రశ్నలు

**బాధితులకు ప్రత్యామ్నాయం చూపించకుండా నోటీసుల వెనక హేతువు ఏమిటి?**

**తవ్వకాలపై ఉన్న వివాదంలో అసలు అనుమతులు ఏ దశలో మంజూరయ్యాయి?**

గ్రావెల్ అక్రమంగా తరలింపుతో ప్రభుత్వ ఆదాయానికి ఎంత నష్టం జరిగిందో లెక్కలు చూపగలరా? ఎస్సీ వర్గాల కుటుంబాలను వెలివేయడంలో ఏమైనా వివక్ష ఉన్నదా? ఉందనే విధంగా అధికారులు ప్రవర్తిస్తున్న తీరు తేటతెల్లం చేస్తుంది. లక్ష్మీపురం చెరువులో గ్రావెల్ మాఫియా ర్యాంపేజ్

### జిల్లా అధికారులు.. తప్పించుకుని తిరుగుతున్న ధన్యులు

వ్యవస్థలు స్వచ్ఛంగా ఉండాలన్న ఆకాంక్ష ఇప్పటికీ కోరికగానే మిగిలింది. . జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నట్టు వ్యవహరిస్తూ, స్పందించకుండా పక్కదారి చూస్తుండడం గమనార్హం. ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన యంత్రాంగం, ఒక మైనింగ్ మాఫియాకు వేదికగా మారడం దురదృష్టకరం.

### ఏఈ సతీష్ .. ఇంజనీర్‌గా కాదు.. మాఫియా భాగస్వామిగా?

ఇలాంటి అన్యాయాన్ని నిలిపే బాధ్యత వహించాల్సిన ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పామర్తి సతీష్, తన ప్రవర్తనతో రెండు పాత్రలు పోషిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఒకవైపు శాఖా పరంగా మౌనంగా ఉండడం, మరోవైపు నడిరాత్రి నుంచే తవ్వకాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం, డంపర్లు చెరువు గట్టు దాటి వెళ్లేలా మార్గాల ఏర్పాటు చేయడం వంటి చర్యలు, ఇతనికి తవ్వక ముఠాలో వేరే పాత్ర ఉన్నట్టు సందేహం కలిగిస్తోంది. లక్ష్మీపురం చెరువులో గ్రావెల్ మాఫియా ర్యాంపేజ్

### లక్ష్మీపురం చెరువుకు సమీపంలో ఎస్సీ ప్రజల నివాసాలపై ఉక్కుపాదం

వారం గడవకముందే తవ్వకాలు ప్రారంభించిన అధికారులు.. స్థానికులు భయభ్రాంతుల్లో ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం, గుజరనాటి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం చెరువు వద్ద ఇటీవల జరుగుతున్న తవ్వకాల అంశం తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. చెరువు గట్టుకు అతి సమీపంలో దశాబ్దాలుగా నివసిస్తున్న ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన 12 మంది కుటుంబాలకు ఇటీవల అకస్మాత్తుగా అధికారులు నోటీసులు జారీ చేశారు.

### వారసత్వ భూములపై నివాసం.. ఇప్పుడేమిటి ఈ బెదిరింపు?

**ఈ నోటీసుల్లో పేర్కొనబడిన కుటుంబాలు తమ తాతల తండ్రుల కాలం నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని పేర్కొంటున్నారు.**

#### వివరాల ప్రకారం

1. కొండా భక్తుల సుదర్శన్-1 ఎకరం
2. కొండా బత్తుల రాంబాబు- 2 ఎకరాలు
3. దారపల్లి సత్యనారాయణ -50 సెంట్లు
4. వెలుసూరి ముసలయ్య -50 సెంట్లు
5. దుర్గపు శ్రీను- 50సెంట్లు
6. దాసరి నాగేశ్వరరావు-50 సెంట్లు
7. కొండ బత్తుల సుశీలరావు-1ఎకరం
8. పిప్పర రమణయ్య-40సెంట్లు
9. దాసరి నాగన్న - 50సెంట్లు
10. అర్జు రాంబాబు-2 ఎకరాలు
11. కొండా బత్తుల పౌలు-70 సెంట్లు
12. చిలకలపూడి గంగాచారి- 50 సెంట్లు

ఇందులోని ప్రతి కుటుంబం కూడా ఎస్సీ వర్గానికి చెందినదిగా ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

ఇలా నోటీసులు ఇచ్చారు...

అలా తవ్వకాల పనులు మొదలు!

### 2025 మార్చి 28న నోటీసులు జారీ అయ్యాయి.

కానీ వారం కూడా గడవకముందే, ఏప్రిల్ 4న అనుమ తులు తెచ్చి తవ్వకాలను ప్రారంభించినట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఈ విషయంపై బాధిత కుటుంబాలు మాట్లాడుతూ..**
“మాకు ప్రత్యామ్నాయం చూపించకుండా నోటీసులు ఇచ్చా రు. పిల్లలతో సహా భయం గుప్పిట్లో ఉన్నాం. నివాసాలపై భూమి అదిరిపడి పేలుతున్న బాంబులు శబ్దాలు వినిపిస్తున్నాయి” అని వాపోతున్నారు.

### కమ్యూనికేషన్ లోపం.. లేదా ఉద్దేశపూర్వక చర్య?


ఇరిగేషన్ శాఖలో డిఈ తవ్వకాలను ఆపినట్టు అధికారులు చెబుతుంటే, ఇరిగేషన్ ఏఈ సతీష్ దగ్గరుండి తవ్వకాలు జరిపిస్తున్నారని, ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. ఇది స్పష్టంగా అధికారిక సమన్వయం లోపాన్ని, లేదా క్షేత్రస్థాయిలో ఉద్దేశపూర్వక చర్యలను సూచిస్తోంది.





### నోటీసులో ఏముంది?

**నోటీసులో పేర్కొన్న ప్రకారం,**
ఆర్ ఎస్ నెంబర్ 440లోని ప్రభుత్వం గుర్తించిన చెరువు / బంజరు / మెట్ట సర్వే భూములపై అక్రమ కబ్జా తొలగించాలని పేర్కొన్నారు. అయితే, స్థానికులు దశాబ్దాల కాలం నుంచే అక్కడ నివసిస్తున్నవారిగా పత్రాల ద్వారా పేర్కొంటున్నారు.





### బాధితుల విజ్ఞప్తి

“మాకు ప్రత్యామ్నాయం చూపించకుండా, నోటీసులతో బెదిరించి తవ్వకాలను జరపడం అన్యాయం. మా జీవితాలపై పెను ప్రభావం చూపే ఈ చర్యలను ఆపాలని, బాధితులు కోరుతున్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించాలి

## మధ్యవర్తుల ప్రమేయం లేని రైతుల ఉత్పత్తులకు చెక్

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం పెన్ పవర్ జూలై 19:** ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా పౌరులు చైతన్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రైతు బజార్ నిర్వహణ అంశాలు మరియు ప్లాస్టిక్ కు బదులు ఇతర ప్రత్యామ్నాయ సంచులు వినియోగం షాపును ఆయన పరిశీలించారు. ప్లాస్టిక్ కాలుష్యం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రణ చర్యలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగుతోందన్నారు, తాజాగా జూలై నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమం "ప్లాస్టిక్ కాలుష్యం అంతం "అనే ఇతి వృత్తంతో స్వర్ణాంధ్ర-2047" లక్ష్యాన్ని చేరుకో వడంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వ హించామ న్నారు..ప్లాస్టిక్ కాలు ష్యాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ముందుగా ప్రతి కార్యాలయం సంస్థలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరి గిందన్నారు. సర్క్యులర్ ఎకానమీ సాధించాలంటే ఈ-వేస్ట్ సేకరణ, సరైన రీసైక్లింగ్ చాలా అవసరమన్నారు. జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు విద్యార్థులు,యువతతో పాటు ఎన్జీవోలు, కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొనాలని,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కేవలం ఒక రోజు కార్యాచరణ కాదనీ,ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ మన స్ఫూర్తిగా స్వీకరించి, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాముల వ్వాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణపై విస్తృత ప్రచారం గావించడంతోపాటు వివిధ పరిశుభ్రత అంశాలను ప్రామాణికంగా తీసుకుని ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందనీ, ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కు బదులు ఇతర ప్రత్యా మ్నాయ సంచులను తప్పని సరిగా వినియోగించి ప్లాస్టిక్ కాలు ష్యాన్ని నియంత్రించాలన్నారు. కూరగాయలు పండిం చే రైతులకు సరసమైన గిట్టు బాటు ధరలు లభించడం తోపాటు వినియోగదారులకు తాజాగా అందుబాటు ధరలలో కూరగాయల విక్రయించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక సామాజిక సేవా కార్యక్రమం రైతు బజారని వెల్లడించారు. రైతు బజార్ నందు రైతులతో ఆయన ముచ్చ టిస్తూ కూరగాయలు ఎక్కడ పండిస్తున్నారు ఏ సమయానికి రైతు బజార్‌కి వస్తున్నది, విక్రయ లావాదేవీలు రైతు బజార్ ఫంక్షన్‌లపై ఆరా తీశారు. కూరగాయలు నిత్యవసర వస్తువుల నాణ్య తలను ఆయన స్వయంగా పరిశీలించారు. రైతులు తమ ఉత్పత్తులను మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించడంలో సహాయం చేయడం రైతు బజార్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు మార్కెటింగ్ వ్యవస్థ ఎక్కువగా మధ్యవర్తుల చేతుల్లో ఉండటంతో నిజమైన రైతులు ప్రయోజనం లేక పోతున్నారని, రైతులు, వినియోగ దారుని మధ్య వివిధ స్థాయిలలో మధ్య వర్తులు ఉండడం, తూనికలు కొలతల నిర్వహణ చెల్లిం పులలో దుష్ప్రవర్తనల ద్వారా దోపిడీ చేస్తున్న నేపథ్యంలో వీటికి చెక్ పెట్టే దిశగా రైతు బజార్లు ఆవిర్భవించాయన్నారు. రైతు బజారును సాంప్రదాయ మార్కెటింగ్ మార్గంలో అటు ఉత్పత్తిదారులకు ఇటు వినియోగదారులకు మేలు జరిగేలా సమన్వయంతో నిర్వహించేలా ఎస్టేట్ అధికారి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతి షాప్ ముందు ధరల సూచిక పట్టికలను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కె టింగ్ శాఖ అధికారిని కే. విశాలాక్షి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎస్టేట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సోము వీర్రాజు దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు దంపతులు ఈ రోజు ప్రసిద్ధ వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారి వెంట మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి దంపతులు కూడా ఉన్నారు. వారు ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు వారికి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదం మరియు చిత్రం పట్టం బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం, తమలంపూడి రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, నియోజకవర్గ కన్వీనర్ అయనవిల్లి సత్తిబాబుగౌడ్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ శిష్ట కుటుంబ రావు, రాష్ట్ర యువ మోర్చా కార్యదర్శి కలబత్తుల చిన్నారీ, మాజీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, మండల అధ్యక్షులు యు. వెంకటేశ్వరరావు, సంపతీ కనకేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దంశెట్టి శ్రీనివాస్, పెన్నాడా చిన్నా, బొర్రా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆలయ అభివృద్ధిపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దేవస్థాన పరిపాలనలో ప్రజా భాగస్వామ్యం ముఖ్యమని వారు పేర్కొన్నారు.

# సైబర్ నేరాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## ఎస్సై డి.రామ్ కుమార్



**సీతానగరం, పెన్ పవర్, జూలై 19:** సైబర్ నేరాలు బారిన విద్యార్థులు పడకుండా దూరంగా ఉండాలని ఎస్సై డి.రామ్ కూమార్ అన్నారు. శనివారం స్థానిక సీతానగరం మండలంలో గవర్నమెంట్ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువత అనేక రుగ్మతలుకొని తెచ్చుకుంటున్నారని, అలాగే అర్హత లేకుండా యువత ద్విచక్ర వాహనాలు వాడడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించే భాగంగా విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల తోమాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక రుగ్మతలకు గురవుతారన్నారు. మాదక ద్రవ్యాలు వాడకం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించ డంతో పాటు ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళ భద్రత గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళా భద్రతపై విద్యార్థులకు, యువతకు అవగాహన ఉండాలని సూచించారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, ఇతరత్రా నేరాల పట్ల అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలోపోలీసు సిబ్బంది ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణ





**వై రామవరం, పెన్ పవర్,జూలై 19 :** మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ కే బాపన్న దొర తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని తెలపారు. మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించి సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నినాదాలు చేశారు. అనంతరం వైరామవరం సెంటర్లో మానవహారం నిర్వహించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించడం వలన కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సాకుర్రు గున్నేపల్లి అగ్రహారంలో సుపరిపాలన తొలి అడుగు



**అమలాపురం,రూరల్ పెన్ పవర్ జూలై 19:** మండలం,లోని సాకుర్రు గున్నెపల్లి అగ్రహారం గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబులి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అమలాపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీమతి అధికారి జయ వెంకటలక్ష్మి బాబ్జి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, గ్రామ కమిటీ పెద్దిరెడ్డి రాము, ముత్తబత్తుల రమణ, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయ లక్ష్మి, మాజీ ఎంపీపీ ఎరుబండి వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి రాంబాబు, విత్తనాల ప్రసాద్, రంకి రెడ్డి బుజ్జి, కేతా వీరస్వామి, చింత శంకర్ మూర్తి, వాకపల్లి వెంకయ్య నాయుడు కేతా శివన్నారాయణ, పెద్దిరెడ్డి సురేష్, నాగబత్తుల ఏడుకొండలు, మందా గెద్దయ్య, మోటూరు బాలాజీ, పరమట శరత్బాబు, కైరం రాము,అనుపిండి సీతారామయ్య, పెద్దమల్లు వీరభద్రం కాట్రుక్ కృష్ణ, బుడితి రాజు, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీలర్లు పాల్గొన్నారు.

## గీతాపరివార్ 5వ వార్షికోత్సవం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారి దేవస్థానం లో శనివారం ఉదయం గీతాపరివార్ సంస్థ ఆధ్వ ర్యంలో సంస్థ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సామూహిక గీతా పారాయణం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతాపరి వార్ సభ్యులు ర్యాలి రామగోపాల్, ర్యాలి సుబ్బలక్ష్మి, గట్టి బ్రహ్మాజీ మాట్లాడుతూ, "గీతాపరివార్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లో ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా భగవద్గీత 18 అధ్యాయాల శుద్ధ పఠనం శిక్షణను అందిస్తోంది. ప్రతిరోజూ కేవలం నలభై నిమిషాలు ఫోన్‌లో పాల్గొనడం ద్వారా ఎవరికైనా ఈ శిక్షణ లభించగలదు," అని తెలిపారు. సామూహిక గీతా పారాయణం అనంతరం భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేయబడినాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కార్యని ర్వాహణ అధికారి వి.వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ, "భక్తులు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం హర్షణీయమైనది. భగవద్గీతను చదవడం, అర్థం చేసుకోవడం జీవనవిధానాన్ని మార్చగల శక్తివంతమైన మార్గం," అని పేర్కొన్నారు. స్థానికంగా గీతాపరివార్ సభ్యుల కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## కామనగరువులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




**అమలాపురం రూరల్ పెన్ పవర్ జూలై 19:** మండలం లోని కామనగరువు గ్రామంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్... కలుషిత నీరు త్రాగవద్దు- రోగాలు కొనితెచ్చుకోవద్దు,పరిశుభ్రతే- మన ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రం-పర్యావరణం భద్రం అంటూ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, స్థానికులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరపరాజు, ఐసీడీఎస్ సూపర్వైజర్ కె. అన్నపూర్ణేశ్వరి, జేఏబీసీ ఆదినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్, కృష్ణ, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్స్, హెల్త్, డ్వాక్రా, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదేవరపేటలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 19:** మండలంలోని అన్నదేవరపేట గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగినది పంచాయతీ సెక్రటరీ డీ.ఎస్.సి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా స్థానిక హై స్కూల్లోని విద్యార్థిని, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని గ్రామంలోని పుర వీధుల గుండా బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి యందు మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ ని నిషేదించండి - భవిష్యత్ తరాలను కాపాడండి, ప్లాస్టిక్ ని వారించండి- భూమిని రక్షించండి, ప్లాస్టిక్ కవర్లు వద్దు - చేతి సంచులు ముద్దు అని స్లొగన్స్ చేశారు. తరువాత విద్యార్థినీ విద్యార్థులతో, గ్రామ స్తులతో, వ్యాపారస్తులతో, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పంచాయతీ నందు జరిగిన మీటింగ్లో ప్రజలందరికి ప్లాస్టిక్ నిషేధించడంపై ఎంపీడీవో అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈ సూర్జాన్, ఏపీఎం ఎన్.మంగాయమ్మ, సచివాలయ ఈఏ దాదా, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కె.రవి ప్రకాష్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఉత్సాహంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కాకినాడ, జూలై 19 పెన్ పవర్:** ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం కాకినాడ కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిసరాల శుభ్రత చేపట్టడంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. వికాస, పౌరసరఫరాలు, డ్వా మా ప్రణాళిక శాఖల అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సిబ్బంది సమిష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రమ దానంతో మానవహారం ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అనంతరం డీఆర్వో జె. వెంకటరావు అందరికీ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి,సీపీవో పీ.త్రినాథ్, వికాస పీడీ కె. లచ్చారావు,కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్, పౌరసరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్లాస్టిక్ వల్ల నీరు నేల కలుషితం

## అమలాపురం కమిషనర్ నిర్మల్ కుమార్

అమలాపురం పెన్ పవర్ జూలై 19: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అమలాపురం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం నుండి గడియారస్థంభం వరకు "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" అనే ఇతివృత్తంతో అవగాహన ర్యాలీ నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పురపాలక సంఘం కార్యాలయం నుండి గడియారస్థంభం సెంటర్ వరకు కొనసాగింది. గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద సభా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమీషనరు వి.నిర్మల్ కుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ పెనుభూతంగా మారిందని, ప్లాస్టిక్ వలన నేల,నీరు కలుషితం అవుతుందని, ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాదులు వస్తున్నాయని,పట్టణ పౌరులు, వ్యాపారులు బాద్యతగా వ్యవహరించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను, పాలిథీన్ కవర్లను నిషేదించి,పర్యావరణ హితమైన గుడ్డ, నార,పేపరు సంచులను మాత్రమే వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.,ప్రజాప్రతినిధులు అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి,కమీషనరు వి.నిర్మల్ కుమార్, డీఈఈ కె.వి.వి.సత్యనారాయణ, ఏఈలు వి.కృష్ణ, డి.భాస్కర్, కె.వెంకటేష్ , టీపీవో బి.సంయుక్త రాణి, మేనేజర్ డి.ప్రభాకర్ ,ఆర్ వో బి. శ్రీలక్ష్మి ,మెప్మా సి.ఎంఎం సయ్యద్ హుస్సేన్ ,వార్డు కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, సచివాలయం మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.







# అంగన్వాడీలకు పిల్లలను పంపించండి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** అంగన్వాడీలకు పిల్లలను పంపించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని రాజపూడి అంగన్వాడీ కేంద్రంలో మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి రేఖా బులిం రాజు, సొసైటీ ప్రెసిడెంట్ ఉప్పలపాటి బుల్లబ్బు పిల్లలకు పిపి1, పీపీ 2 పుస్తకాలు రంగు పెన్సిల్స్, పలకలు, బలపాలు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మంచి అలవాట్లు, నడవడిక, క్రమశిక్షణ కలిగి ఉంటారని పిల్లలకు ఉదయాన్నే గ్రుడ్డు, పాలు మధ్యాహ్న భోజనం సాయంత్రం వరకు అంగన్వాడీ కేంద్రాలు కాన్వెంట్స్ తో సమానంగా అంగన్వాడీ కేంద్రాలలో బోధన పద్ధతి ఉంటుందని తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి రేఖా బులిరాజు, సొసైటీ ప్రెసిడెంట్ ఉప్పలపాటి బుల్లబ్బు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అమ్మాజీ, గ్రామ సెక్రటరీ నరసింహ మూర్తి, ముమ్మన దుర్గ, బత్తుల వెంకన్న, తిరువీధుల పరమటయ్య పాల్గొన్నారు.

# జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్గా లలితకుమారి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** జగ్గంపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా జీవి లలితకుమారి శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె రాజమండ్రి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా పనిచేసారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ గా ఉన్న రాజకుమారి చొల్లంగి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో నా వంతు పాత్ర పోషిస్తానని వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానన్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు మంచి పోషకాహారం వారి యొక్క ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యావంతులుగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





# వాడపల్లిలో విషాదం

## గోదావరి నదిలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు

### భద్రతా లోపాలపై భక్తుల ఆగ్రహం .. యువకుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ జులై 19:** శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చి గోదావరి నదిలో స్నానం చేస్తున్న ఓ యువకుడు గల్లంతైన దుర్ఘటన వాడపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి పామర్తి దినేశ్ (22) తన స్నేహితులతో కలిసి వాడపల్లికి విచ్చేశాడు. స్వామి దర్శనానంతరం స్నానార్థం నదిలోకి దిగిన అతడు కొద్ది సేపటికే కనిపించకుండా పోయాడు. ఈ దృశ్యం చూసిన స్నేహితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వారు సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు ప్రారంభించారు. దినేశ్ గల్లంతవార్త తెలిసిన కుటుంబ సభ్యులు వాడపల్లికి చేరుకొని తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ సంఘటనతో వందలాది భక్తులు కలత చెందారు. భద్రతా లోపాలపై వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నదీ తీర ప్రాంతాల్లో కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, హెచ్చరికా బోర్డులు, గేట్లు, నిబంధనలు లేకపోవడాన్ని భక్తులు తీవ్రంగా విమర్శించారు. "కేవలం ఫోటోలకే అధికారులు వస్తారు, భద్రతా చర్యలు మాత్రం లేవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గల్లంతయిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించారు. గౌతమి గోదావరిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని తెలిపారు. సంఘటనా స్థలంలో భద్రత పెంచాలని, పర్యాటకులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పోలీసులకు, ఎమ్మార్వో అధికారులకు సూచించారు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతుండగా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని భక్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**భద్రతా లోపాలపై భక్తుల ఆగ్రహం**

యువకుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చి గోదావరి నదిలో స్నానం చేస్తున్న ఓ యువకుడు గల్లంతైన దుర్ఘటన వాడపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి పామర్తి దినేశ్ (22) తన స్నేహితులతో కలిసి వాడపల్లికి విచ్చేశాడు.

# కారం సింగరాజును పరామర్శించి వైఎస్.సి.పి

## వై.సి.పి.పార్టీ మండల నాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.19:** మండలంలోని కొప్పల్లి గ్రామానికి చెందిన కారం సీత రామయ్య కుమారుడు కారం సింగరాజు వారం క్రితం తన స్వగ్రామం నుండి తులసిపాక రహదారి పై మారేడు మిల్లి ఘాడ్,రహదారి పై ద్విచక్ర వాహనం పై వెళ్లుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న లారీను తప్పించ బోవుచుండగా ప్రమాదవు శాత్తు రహదారి పై పడడంతో కారం సింగరాజు కుడి కాళు విరిగి పోవడం జరిగింది.కారం సింగరాజు బంధువులు హుటా హుటీనా భద్రాచలం ప్రైవేటు వైద్య శాలకు తరలించారు.భద్రాచలం ప్రైవేటు వైద్యశాల వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి,కాళ్లుకు ఆపరేషన్, చేశారు. అనంతరం తమ స్వగ్రామానికి కారం సింగరాజు చేరుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వి.ఆర్.పురం మండల వై.సి.పి.నాయకులు శనివారం కారం సింగరాజును పరామర్శించి,వై.సి.పి.పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని,భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చిన్న మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, ఆర్.టి.ఐ.విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,జిల్లా అధికారప్రతినిధి చిక్కాల బాలకృష్ణ (బాలు)మండల నాయకులు చింతరేవుపల్లి పిసా అధ్యక్షులు కోటం జయరాజు,ఎస్.సి.సెల్ నాయకులు మాచర్ల వెంగళరావు,స్థానిక కార్యకర్తలు సోడి రంగారావు, పెంటయ్య,సోడి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పల్లి టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం

# తల ఇక్కడ -మొండెం అక్కడ



**అమలాపురం పెన్ పవర్ జూలై పద్మ 19 :** అంబేద్కర్ కోనసీమ జిల్లా..ముమ్మిడివరం నియోజకవర్గం...అన్నంపల్లి టోల్ గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం శనివారం జరిగింది. మహిళ తల తెగి దూరంగా పడిపోయిన వైనం పలువురిని కలవర పెట్టింది. ముమ్మిడివరం మండలం అన్నంపల్లి టోల్ గేట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ, యువకుడు మృతిచెందారు. మొదట ట్రాక్టరు వెళుతుండగా దానిని ఆటో ఓవర్ టేక్ చేసే సమయంలో మోటారు సైకిలు ఎదురుగా ఢీకొంది. ఆటోలోని మహిళ రోడ్డుపై పడిపోగా, ట్రాక్టరు ఆమె మెడపైనుండి వెళ్లడంతో, మహిళమెడనుండి తలతెగి దూరంగా పడిపోవటంతో ఆమె ఘటనా స్ఠలంలోనే మృతి చెందింది. బైకుపై వెళుతున్న యువకుడు కూడా తీవ్రగాయాలతో మృతిచెందాడు. కోమలి ప్రయివేటు ట్రావెల్ బస్సు డ్రైవరు భీమవరంకు చెందిన బొంతు రాంబాబుగా గుర్తించారు. మృతిచెందిన మహిళ యానాంకు చెందిన మహిళగా తెలిసింది,ఈమె అమలాపురంలో ఆటో ఎక్కినట్లుగా సమాచారం, పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సంఘటనా స్ఠలం భీతావహంగా మారడంతో స్ఠానిక పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు..

# జగ్గంపేటలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ చెన్నరావు మాట్లాడుతూ నేటి స్వచ్ఛ ఆంధ్ర స్వఛ్ ఆంధ్ర థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చెయ్యడం యొక్క లక్ష్యం ప్రజారోగ్యం, పర్యావరణ స్థిరత్వం మరియు సమాజ అవగాహనను ప్రోత్సహించడం అని తెలియజేశారు. ప్లాస్టిక్ రహిత అవగాహనను పెంచడానికి మరియు సంస్థలను ప్లాస్టిక్ రహిత క్యాంపస్ లుగా మార్చడానికి, కళాశాల పర్యావరణ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడు యొక్క భాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ, స్లోగన్స్ రైటింగ్, ర్యాలీ, మానవహారం మరియు ప్లాస్టిక్ నివారణ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ.క్యూ.ఏ, సికో–ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత కోసం చొరవ తీసుకున్న హై స్కూల్ కమిటీ



**కొత్తపేట/రావులపాలెం పెన్ పవర్ జూలై19:** వేదిరేశ్వరం హై స్కూల్ చైర్మన్ మారే సుబ్బా యమ్మ నేతృత్వంలో స్కూల్ కమిటీ సభ్యులు కలిసి, పాఠశాలకు సంబంధించిన ముఖ్య సమస్యలను శనివారం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావుకు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి రెండు ప్రధాన సమస్యలును సభ్యులు పేర్కొన్నారు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల పాఠశాల సమయంలో స్కూల్ వెలుపల నుండి వ్యక్తులు ప్రవేశించటం ద్వారా విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఆటస్థలంలో విద్యుత్ స్తంభం ఉండడం వల్ల పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. గతంలో ఈ విషయాన్ని అధికారులకు తెలియజేయగా, విద్యుత్ శాఖ వారు పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సిందేనని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ అంశాలపై వెంటనే చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తు కోసం సరైన మార్గం వేస్తామని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు హామీ ఇచ్చారు. ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన లెంత్ ,వ్యయంపై వివరమైన ఎస్టిమేషన్ తీసుకుని, అదే ఆధారంగా పరిష్కారం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ బాధ్యతను గ్రామ తెలుగుదేశం నాయకులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అడ్డగళ్ళ రామదుర్గ, గోరస నూకరత్నం, రావులపాలెం మండలం ఎంఈఓ నాగ కుమార్, ఎంఈఓ–2 శ్రీనివాసరాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అల్లవరంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ

## ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ నిషా



**అల్లవరం,పెన్ పవర్ జూలై 19:** స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అల్లవరం లో గ్రామంలో శనివారం రోజున విశేషంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బాలవేణి నేతృత్వం వహించారు. ముఖ్య అతిధి గా జాయింట్ కలెక్టర్ నిశాంతి విచ్చేసారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. బండిగుప్తాపు పాండురంగ మరియు రుద్రరాజు గోపాలకృష్ణ రాజు గ్రామమంతా రూ. 1,00,000 విలువైన జ్యూట్ బ్యాగులు రేషన్ కార్డు ఉన్న వారికి పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ వద్దు – బట్ట సంచులే ముద్దు,పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది" వంటి నినాదాలతో గ్రామ ప్రజలకు సందేశమిచ్చారు. ర్యాలీలో ఇకనుంచి తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి పంచాయతీ శానిటేషన్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయ కూడదని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలను చైతన్యం తీసుకురావడానికి దాతలు తమ విరాళాలు విరువగా అందించారు. కంకిపాటి గోపాలకృష్ణ కంకిపాటి వీరబాబు ఉపాధి హామీ కార్మికులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో లక్ష్మణరావు,తాసిల్దార్ నరసింహారావు,డివిజన్ పంచాయతి అధికారి బొజ్జి రాజు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి డి శాంతా లక్ష్మి, మండల ప్రత్యేక అధికారి ఎస్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి రాజమోహన్ ఎంపీటీసీ మౌనిక వరలక్ష్మి సొసైటీ ప్రెసిడెంట్ కంకిపాటి గోపాలకృష్ణ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉపాధి హామీ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి





రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జులై 19: ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడానికి ప్రజలంతా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాజమహేంద్రవరంలోని వై జంక్షన్ నుంచి సుబ్ర హ్మణ్యం మైదానం వరకు జరిగిన "ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం" ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కో థీమ్‌తో కార్యక్రమం ఎస్ఎఎస్ఎ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జూలై నెలలో "ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం" అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణానికి సం బంధించి జరిగే అనర్థాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టినా, ప్లాస్టిక్ వినియోగాన్ని ఆశించిన మేర తగ్గించలేక పోతున్నామన్నారు. ఇకనైనా ఈ అంశంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతం అవుతుతాయని చెప్పారు. బయటికి వెళ్ళేట ప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాక జ్యూట్ బ్యాగులను, కాటన్ బ్యాగుల ను వెంట తీసుకువెళ్లాలని ప్రజలకు సూచిం చారు. ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న వారిపై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ తనిఖీలు నిర్వహించి, జరిమానాలు విధిస్తోందని చెప్పారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన వస్తువులను మెప్మా ద్వారా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఇటీవల రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించిందని, ఈ అవార్డు మనకి రావడంతో మన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. స్వచ్ఛత విషయంలో ప్రమాణాలు మరింతగా పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకు న్నట్లుగానే నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి.రామలింగేశ్వర్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా వెనక్కి తిరిగి ఇచ్చేస్తే వారికి నగరపాలక సంస్థ ప్రోత్సాహక బహుమతిని అందజేస్తుందని చెప్పారు. దీనికోసం జాంపేట జంక్షన్, వివెల్ పురం, దానవా యి పేటలో ప్రత్యేక ఔట్లెట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల సిబ్బంది "ప్లాస్టిక్ వద్దు కాటనే ముద్దు", "ప్లాస్టిక్ భూతం, పర్యావరణ హాని" అనే నినాదాలతో రూపొందించిన ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి.రామలింగేశ్వర్, ఆర్ఎంసి ఆరోగ్యాధికారిణి డా.వి.వినూత్న, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన పెంపొందించాలి

## జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్








**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్ ,జూలై 19,పెన్ పవర్:** ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదం నుంచి సమాజాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందు కు రావాలని జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండ్యన్ అన్నారు. శనివారం కాకినాడ ఆనంద భారతి గ్రౌండ్‌లో నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ట్రైనీ కలెక్టర్ మానీషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెప్మా మహిళల సంఘాలు ఏర్పా టు చేసిన ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై స్టాల్స్‌ను, పట్టణ మహిళలు వేసిన ఆకర్షణీయ రంగోలిలను అతిథులు పరిశీలిం చారు. సభలో మాట్లాడిన వీరపాండ్యన్, ప్లాస్టిక్ వాడకం వలన కలిగే హానికర ప్రభావాలను ప్రజలు గుర్తించి, తమ జీవన విధానంలో చిన్న చిన్న మార్పులు తీసుకురా వాలన్నారు. ఈ మార్పుల ద్వారానే ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటు సాధ్యమవుతుందన్నారు. "తమ వార్డు, గ్రామం, ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేం దుకు ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ పొల్యూష న్‌కు అంతం నినాదంతో నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, ప్రతి మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ నెల కార్యక్రమాన్ని ప్లాస్టిక్ వినియోగ నిషేధంపై దృష్టిపెట్టి నిర్వహి స్తున్నామ న్నారు. ఈ ఉద్యమానికి కలెక్టరేట్ నుంచే నాంది పలకామని వివరించారు. ఎమ్మె ల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతతో జీవనశైలిని మార్చుకుం టేనే ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిం చవచ్చని అన్నారు. ప్రభు త్వ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామిగా ఉండాలని పిలుపునిచ్చా రు. అనంతరం కలెక్టర్ షణ్మోహన్ ప్రతిజ్ఞ చేయించి, పారిశుద్ధ్య కార్మికు లను సత్కరించారు. రంగోలీ, పోటీలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజే శారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషన ర్ కేపీ. సుధాకర్, మెప్మా పీడీ బి.ప్రియం వద, డీఎం అండ్ హెచ్ఓ డా.జె. నరసింహ నాయక్, ఎంహెచ్ఓ డా. కె. పృద్వీచరణ్, సూపరిం టెండెం ట్ ఇంజనీర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లి శనీశ్వరునికి

# ఘణంగా తైలాభిషేకములు



**కొత్తపేట, పెన్ పవర్, జూలై19:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర(శనీశ్వర) స్వామి వారి దేవస్థానంలో శనివారం తైలాభిషేక మహోత్సవాలు శ్రద్ధాభక్తులతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తైలాభిషేక సేవలకు భక్తులు అందించిన విరాళాలు 1,65,150రూపాయలు కాగా, అన్న ప్రసాదానికి విరాళాలుగా 29,830రూపాయలు స్వీకరించబడినాయి. మొత్తం ఆదాయం 1,94,980 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిసహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.

# స్మార్ట్ భారం వద్దు




**కుక్కునూరు,పెన్ పవర్,జులై 19** :గత ప్రభుత్వం వైసీపీ విధానాలనే కూటమి ప్రభుత్వం అవలంభిస్తూ ప్రజలను స్మార్ట్ మీటర్ల మాటున దగా చేస్తుందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ.కృష్ణ చైతన్య అన్నారు. శనివారం కుక్కునూరు మండల సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని తక్షణమే ఆపకపోతే పెద్ద యెత్తున ఉద్యమానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల బిగింపు,ట్రూ అప్ చార్జీలు,ఇంధనపు సర్దుబాటు తదితర చార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సిబ్బంది ఇళ్లకు వచ్చి స్మార్ట్ మీటర్లను బిగిస్తే ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారు. జగన్ ప్రభుత్వంలో అదానీ నుంచి ముడుపులు తీసుకుని 25 ఏళ్ల ఒప్పందంతో ప్రజలపై రూ. 1500 కోట్ల భారాన్ని మోపారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలను మోసగించిందన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో విద్యుత్ కార్యాలయాల ముట్టడి చేస్తున్నట్టు తెలిపారు.

# ఘనంగా తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు

**కిర్లంపూడి, పెన్ పవర్,జులై 19:** జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు శనివారం కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం రామచంద్రపురం గ్రామంలోని రమేష్ స్వగృహం లో జనసేన పార్టీ నాయకులు, అభిమానుల ం,కార్యకర్తలు మధ్య భారీ కేకులను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి జనసేన పార్టీ నాయకులు,కూటమి నాయ కులు, కార్యకర్తలు తుమ్మలపల్లి శేఖర్, రమేష్, చందు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తుమ్మలపల్లి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినం సందర్భంగా తుమ్మల పల్లి రమేష్ రామచంద్రపురం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు, శుభకార్యాలకు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికి రమేష్ స్వగృహం నందు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు...





# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



## అడిషనల్ ఎస్పీ భీమారావు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 19:** సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ ఎస్పి భీమారావు అన్నారు. శనివారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు జరిగింది. ఆదిత్య విద్యా సంస్థ డైరెక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భీమారావు మాట్లాడుతూ ఈగల్ గ్రూప్ అనే సొసైటీ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. ఇందులో పోలీస్, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఉంటారన్నారు. సైబర్ క్రైమ్ డ్రగ్స్ లాంటి సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని నివారించడానికి ఈ టీము ఉపయోగపడు తుందన్నారు. డిఎస్పి విశ్వనాథ్ మాట్లాడుతూ జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ వాడకం వల్ల పరిణామాలపై విద్యార్థులలో అవగాహన అవసర మన్నారు. ఇటువంటి నేర ప్రవృత్తికి అలవాటపడటం వల్ల విద్యార్థులు అనేక రకా లుగా నష్టపోతారన్నారు. ఇటువంటి మోసాలు జరిగిన భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ సరోజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. మొబైల్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రమాదాలను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. సోషల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు డ్రగ్స్ వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహనతో ఉండాలని అన్నారు. ఇటువంటి విషయంలో తమ కళాశాల పూర్తి బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఆది ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్ల బాబులు కుటుంబానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శ

కిర్లంపూడి, పెన్ పవర్, జులై 19:మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,ఆళ్ల బాబులు కుటుంబాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం పరామర్శించారు. బాబులు అల్లుడు ఆడారి అశోక్ ఇటీవల మృతిచెందడంతో విషయం తెలుసుకున్న జ్యోతుల నెహ్రూ శనివారం జగపతినగరంలోని బాబులు స్వగృహానికి వెళ్లి అశోక్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించి బాబులు కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చినబాబు, తూము కుమార్, సర్పంచ్ గుడాల శ్రీలతారాంబాబు, కాళ్ల వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ, ఆడారి నానాజీ, కాళ్ళ మురళీకృష్ణ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ





**కాజులూరు, జూలై 19 పెన్ పవర్:** శ్రీ పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో అమలవుతున్న శ్రీమతి డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా, రామచంద్రపురం నియోజకవర్గంలోని మరణించిన కుటుంబ సభ్యులకు ఆదివారం నిత్యావసర వస్తువులను అందజేశారు.ఫౌండేషన్ ట్రస్ట్ ఛైర్మన్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ట్రస్ట్ కోఆర్డినేటర్ మండల వైస్ ప్రెసిడెంట్ గుబ్బల శ్రీనివాస్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిర్రా రాజకుమార్ నేతృత్వంలో ఆయా గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు అందజేయబడిన కుటుంబాలు:కె. గంగవరం మండలం:1.బుడితి పరమేష్ పామర్రు2. సబిది పల్లమ్మ సత్యవాడ3. గోడి సుబ్బారావు సుందరపల్లి. కాజులూరు మండలం: 4. ఆరెల చంద్రరావు పెదలంక,5. నున్న అబ్బులు కొత్త మంజేరు,6. మైలపల్లి సుబ్బారావు శలపాక,7. బత్తుల సాత్విక్ దేగలపేట8. దార్ల జార్జిబాబు తనుమళ్ళ రామచంద్రపురం మండలం: 9. నేదురి సుబ్బారావు చోడవరం,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ పెద్దలు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు ఊరట కలిగించే విధంగా ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయ కంగా నిలిచింది."సమాజ సేవలో భాగంగా నిర్జీవిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని,బాధిత కుటుంబాలకు భరోసా కలిగించడమే తమ ధ్యేయమని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు."

## నేడు వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

**గోకవరం, పెన్ పవర్, జులై 19:** ఆదివారం మండల వైయస్సార్ సీపీ విస్తృతస్థాయి సమా వేశం నిర్వహించనున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ పాటి రాంబాబు తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కృష్ణునిపాలెం రోడ్డులోని ప్రయివేటు ఫంక్షన్ హాలులో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ'కార్యక్రమంపై మండలంలోని కార్యకర్తలు,నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి తోట రాంజీ హాజరుకానున్నారని రాంబాబు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తాం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 19:** రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని సి ఐ టి యు నాయకులు ప్రభుత్వాని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె తాడేపల్లిగూడెం పట్టణం లో రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మోడీ వైఖరి విడనాడాలని అన్నారు. కరోనా సందర్భంగా ప్రజలకు సేవచేసిన మున్సిపల్ కార్మికులను దేవుడుగా పూజించి ఇప్పుడు మా సమస్యలు పట్టించుకోడంలేదని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులుగా ఉన్న వారికి తక్కువ వేతనం ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగస్తులు అనే పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేయడంలేదు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు జోవో నెంబరు 36 ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వయో పరిమితి 62సంవత్సరాలు కు పెంచి గ్రాడ్యుటీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనాల వెంకట్రావు, ధనాల రాజు, తాడికొండ జయరాంకృష్ణ, కొడమంచిలి ప్రసాద్, సోమరపేట సతీష్ , తాడికొండ భాను, కె దయ మణి తదితరులు నాయకత్వం వహించారు.







## ప్లాస్టిక్ వాడకం నిషేధానికి అందరూ సహకరించాలి

**గోకవరం , పెన్ పవర్,జులై 19 :** మండలకేంద్రం గోకవరం గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై 'స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని శనివారం పంచాయతీ కార్యదర్శి శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూల్ విద్యార్థులు సచివాలయం సిబ్బంది హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొని ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శి శిరీష మాట్లాడుతూ గోకవరం గ్రామ పంచాయతీ పరిధిలో స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్ర మంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం నిషేదంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామంలో దుకాణదా రులుతో పాటు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది స్కూల్ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గొల్లపాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**కాజులూరు, జూలై 19 పెన్ పవర్:** కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను ముఖ్యపాత్ర వహించారు.కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఇంటింటికీ వెళ్లి డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన నాయకులు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, విద్యా, వైద్య రంగాల్లో జరిగే అభివృద్ధిపై వివరాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపాలెం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు నల్లం నాగేశ్వరరావు, ముర్రే శివశంకర్, వనమాడి శీను, కూటమి నేతలు పలివెల ఇజ్రాయిల్, పలివెల రాజు, పిల్లారి శెట్టి నాగ మునేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనలను నిఖార్సయిన నోట్ తీసుకొని విన్నారు.ఈ విధంగా ప్రజల మధ్యకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ కార్యక్రమాలను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్థుల నుండి సానుకూల స్పందనను పొందింది.








## పీఎం శ్రీ ఉత్తమ్మ పాఠశాలగా పెదతాడేపల్లి గురుకులం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 19:** పీఎం శ్రీ ఉత్తమ గురుకుల పాఠశాలగా తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎంపిక అయిందని అడిషనల్ ప్రాజెక్టు కో డైరెక్టర్ పి శ్యాం కుమార్ తెలిపారు. శనివారం ఆ పాఠశాలను జిల్లా పరిశీలనా బృందం సందర్శించింది. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఉత్తమ కిచెన్ గార్డెన్, ల్యాబ్, కెరీర్ గైడెన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ తదితర అంశాలను పరిశీలించిన అనంతరం ఉత్తమ పాఠశాలగా ఎంపికైనట్టు శ్యామ్ కుమార్ ప్రకటించారు. జిల్లాలో ఉన్న 25 పీఎం శ్రీ పాఠశాలలన్నీ పరిశీలించిన అనంతరం ఈ ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసినట్టు వివరించారు. ఈ అవార్డుతో పాఠశాల లోని ప్లే ఫీల్డ్ నిమిత్తం రూ.5లక్షలు, రసాయన పరీక్ష కేంద్రం కోసం రూ.13 లక్షలు పాఠశాలకు అందనుంది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సందర్శన కార్యక్రమంలో ఎంఈఓ వి హనుమ, పిఎంకె జ్యోతి, ఏఎమ్ఓ సుబ్రహ్మణ్యం, పి ఎం శ్రీ ఏఈ వీరస్వామి తదితరులు ప్రిన్సిపాల్ రాజారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో అండగా ప్రభుత్వ బాధ్యత



### పి గన్నవరం ఎమ్మెల్యే

**అమలాపురం పెన్ పవర్ జూలై 19 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్యం కోసం ఖర్చుచేసి ఆర్థికంగా నష్టపోతున్న పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారికి నిజమైన భరోసాగా నిలుస్తోందని తెలిపారు. కష్టసమయంలో ఉన్న ప్రజలకు అండగా నిలబడడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాక, తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నానని, ఎప్పుడైనా వారికి సహాయప దేందుకు తాను సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో మొత్తం 29 మందికి రూ.27,69,585/- విలువైన సీఎంఆ ర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయగా, ఇప్పటి వరకు మొత్తం 300 మందికి రూ.2,27,26,556/- మేర ఆర్థిక సహాయం అందిం చబడినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తూ, సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను చెప్పినట్లు పేర్కొన్నారు.



## ఛలో విజయవాడ జయప్రదం చేయండి: పిడిఎస్యు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 19:** ఈనెల 25న విజయవాడలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జరుగే విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాధర్నా పోస్టర్ను, పాంప్లెట్లన పిడి ఎస్ యు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఎం రూప శంకర్ ,ఎన్ శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాల ని, పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ మంత్స్ ,స్కాలర్షిప్స్ విడుదల చేయాలని కోరారు . కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్కు, కమాటి ,వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు తల్లికి వందనం పథకం పక్కాగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్సి ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జీవో నెంబర్ 77, 117 ను రద్దు చేయాలని, రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలనారు. విద్యారంగ సమస్యలుపరిష్కరించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిందని, కానీ విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి పుస్తకాలు, యూనిఫామ్ ,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఇలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకు ఈనెల 25న విజయవాడలో ధర్నా చౌక్ దగ్గర మహాధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఐటి విద్యార్థి రాజుకి జిల్లా కత్వ సత్కారం



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 19:** ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు దంపతుల కుమారుడు వెంకటరాజును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. జేఈఈ అడ్వాన్స్ పరిక్షల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచి ఐఐటి ముంబై సీటు సంపాధించి జిల్లాలో అందరికీ ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా సెప్టెంబర్లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో వెంకటరాజుకు రూ.10వేల రూపాయల స్కాలర్షిప్ అందజేస్తామని తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధానికి అందరూ సహకరించాలి



**గంగవరం, పెన్ పవర్,జులై 19:** ప్లాస్టిక్ వాడకం నిషేధానికి గ్రామస్తులు సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ పిలుపునిచ్చారు.

మండలకేంద్రం గంగవరంలో ప్లాస్టిక్ వాడకం నిషేధంపై 'స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని శనివారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సచివాలయం సిబ్బంది పాల్గొని ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించి వై జంక్షన్లో మానవ హారం చేపట్టారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం నిషేదంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో దుకాణదారులకు కరపత్రాలను ప్లే కార్డులను పంపిణీ చేశారు.వ్యాపారులతో పాటు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో ప్రకాష్, కూటమి నాయకులు చిన్నారావు, సత్యవేణి ,బుల్లియమ్మ, సచివాలయం, ఉపాధి హామీ సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చొప్పెల్ల సొసైటి చైర్మన్గా నాగిరెడ్డి



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 19:** మండలంలోని చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ గా జనసేన పార్టీకి చెందిన నాగిరెడ్డి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈయన 2001లో చెముడులంక ఎంపీటీసీగా టిడిపి పార్టీ నుంచి టికెట్టు దక్కించుకుని గెలుపొందారు. అలాగే మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఆ కాలంలో పనిచేశారు. ఈ పిఏసిఎస్ పరిధిలో చొప్పెల్ల, చెముడులంక, మడికి, బడుగువానిలంక గ్రామాలకు చెంది ఉంది. ఒకప్పుడు ఈ సొసైటీ అధిక లాభాలతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకుని అందరి మన్ననలను పొందింది. సుమారు 1200 మంది సభ్యులతో ఈ సొసైటీ పగడ్బందీగా నడిచింది. ఆ తరువాత కాలంలో నిర్వాహకుల లోప భూయిష్టతతో దివాలా తీసి నష్టాల బాట పట్టింది. ఇప్పుడు తన హయాంలో ఈ సహకార సంఘాన్ని మళ్లీ లాభాల బాటలోకి తీసుకొస్తానని, రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావుకు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కమిటీలో సభ్యులుగా చొప్పెల్ల కు చెందిన నాగిరెడ్డి స్వామిని, మడికి శివారు మల్లవానితోటకు చెందిన పంపన సురేష్ కుమార్ లను నియమించారు. దీంతో పలువురు ప్రముఖులు త్రిషభ్య కమిటీ కి అభినందనలు తెలియజేస్తున్నారు.

# మాతృశ్రీ వేగులమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో కంబాల

### జాతర ఉత్సవాలకు కంబాల లక్ష రూపాయలు విరాళం

### 300 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ





**గోకవరం, పెన్ పవర్,జులై 18:** మండలంలోని గుమ్మళ్ల దొడ్డి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ దేవత మాతృశ్రీ వేగులమ్మ తల్లి జాతర మహెూత్సవాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత హం˘తులు పట్టి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా బోనాలు ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. కంబాల శ్రీనివాసరావు సతీమణి పద్మావతి దేవి గంగారత్నం బోనాలు నెత్తిపై పెట్టుకుని, మహిళలతో కలిసి గ్రామంలో బోనాలు ఊరేగించారు. మాతృశ్రీ వేగులమ్మ తల్లి జాతర ఉత్సవాల కు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా కార్యక్ర˘మాన్ని నిర్వహించి, 300 మంది మహిళలకు పట్టుచీరలు ఉచి తంగా కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు నియోజకవర్గాల్లో ఆల యాల అభివృద్ధికి లక్షలాది రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగిం దన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్మంకోసం, ప్రజల కోసం నిరం తరం శ్రమిస్తూ ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కటకం చలం, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, సీతా, నాగ రమేష్, వీరాంజలి, పలకశెట్టి శ్రీను, నందూరి దుర్గారావు, బుల్లబ్బాయి, కాకర దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి: వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, జూలై 19 ,పెన్ పవర్:** ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ఏర్పడుతున్న ముప్పును నివారించేందుకు ప్రతి ఒక్కరు చైతన్యంతో ముందుకు రావాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు.
శనివారం రామచంద్రపురం మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా సాగింది. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించే నినాదాలతో ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను వాసంశెట్టి సత్యం అందరితో చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి ఇదే మార్గమని" అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేస్తున్నామన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం. సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే శూన్యమే" అని స్పష్టంగా చెప్పారు.మున్సిపల్ కమిషనర్ రాజు, చైర్పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మున్సిపల్ పరంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి ఇంటిలో పరిశుభ్రత ప్రారంభమవ్వాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహంగా సాగింది. ప్రజల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## సహకార సంఘాల ద్వారా రైతులకు మేలైన సేవలు అందించాలి

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 19:** సహకార సంఘాల ద్వారా రైతులకు మేలైన సేవలందించే విధముగా పనిచేయాలని ఆలమూరు పిఎసిఎస్ త్రిసభ్య కమిటీకి మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సూచించారు. ఆలమూరు పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్గా వంటిపల్లి సతీష్ కుమార్, సభ్యులుగా సూర్య ప్రకాష్ నాగ వెంకట్రావు నియమితులైన సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం బండారు శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. వారిని కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సత్కరించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన ఏర్పాట్లను చేయాలని సూచించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో బొబ్బా సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకులు బైరిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధంతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యం

### ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో రాజు, తాహసిల్దార్ ప్రకాష్ బాబు, సబ్ రిజిస్టర్ సరోజినీ కుమారి



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 19:** ప్లాస్టిక్ నిషేధంతోనే పల్లెల్లో స్వచ్ఛత సాధ్యమని, ఈ మహమ్మారి రహిత సమాజం కోసం ప్రజల్లో అవగాహన పెరగాలని ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజు, తాహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, సబ్ రిజిస్టర్ సరోజినీ కుమారి వ్యాఖ్యానించారు. శనివారం వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర˘మం చేపట్టి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ప్లాస్టిక్ కాలుష్య నివారణకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయిం చారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకు దామంటూ నినాదాలు చేశారు. అలాగే మండల పరిధి అన్ని గ్రామాల్లో స్కూలు విద్యార్థులతో కలిసి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్లాస్టిక్ కాలుష్య నివారణపై అవగాహన కలిగిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ సంద˘ర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపుదల కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. పల్లెల్లో పారిశుధ్యం మెరుగు పడాలన్నా, పరిశుభ్రత పెరగాలన్నా మనందరితో పాటు ప్రజలు సైతం కలిసి రావాలని వారంతా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ఎంఈఓ లు అప్పాజీ, సుబ్బరాజు, సబ్ రిజిస్టర్ సీనియర్ అసిస్టెంట్ విశ్వ ప్రసాద్, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐ.వి.ఆర్.ఎస్, పంచాయితీలో సచివాలయం ఎదురుగా పశువుల నివాసం






**వై రామవరం, పెన్ పవర్, జూలై 19:** మండలంలో చవిటిదిబ్బల పంచాయతీ ఐ.వి.ఆర్.ఎస్ గా సెలెక్ట్ అయిన సంగతి తెలిసిందే. ఈ పంచాయతీలో వ్యవ సాయ సీజన్ ప్రారంభమైన పశువులను కట్టకుండా వదిలివేయడంతో ప్రధాన రహదారులపైనే నివాసం ఉంటున్నాయని స్థానికులు అంటున్నారు. రాత్రి సమయమునందు వరి నారుమళ్ళను ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు పశువులను కట్టకపోవడంతో, కొందరు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. గతంలో దండోరా వేయించి పశువులను కట్టాలని, లేనిచో 500 రూపాయలు జరిమానా వేస్తామన్న రైతులలో చలనం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పశువులు కట్టమని దండోరా వేయించి సుమారు నెలరోజులు కావస్తున్న నేటికీ పశువులను కట్టినదాఖలాలు లేవని స్థానికులు అంటున్నారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే పశువులను కట్టకుండా రోడ్లపై వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రైతులకు సంబంధించిన వరి నారుమల్లు పాడు చేస్తున్న పశువులను, రైతులే కట్టవలసిన ఆవశ్యకత ఉన్న కట్టకపోవడంతో రైతులే నష్టపోతున్నారని స్థానికులు అంటున్నారు. ఐ వి ఆర్ ఎస్ పంచాయతీగా ఎన్నిక కాబడిన చవిటి దిబ్బలలో సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది నిరోధక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

# రామచంద్రపురంలో జాబ్ మేళా



## 25 మందికి ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగాలు

### నిరుద్యోగుల కలలు నిజం చేస్తోన్న కార్మిక శాఖ మంత్రి సుభాష్, ఉపాధి శాఖ దూసుకెళ్తోంది

**రామచంద్రపురం, జూలై 19 పెన్ పవర్:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి డైరెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. ఈ మేళాలో ప్రైవేట్ బ్యాంకులైన యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌ల ద్వారా మొత్తం 25 మందిని ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం, రామచంద్రపురంలోని కె.వి.ఆర్ ఆసుపత్రి వెనుక ఉన్న ఉపాధి కార్యాలయంలో ఈ ముఖాముఖి ఎంపిక ప్రక్రియ జరిగింది. ఇందులో ఐసీఐసీఐ బ్యాంక్‌కు 20 మంది, యాక్సిస్ బ్యాంక్‌కు 5 మంది యువత ఎంపికయ్యారు. త్వరలో వీరికి నియామక పత్రాలు అందించ నున్నట్లు ఆయా బ్యాంకుల ప్రతినిధులు తెలిపారు. ఈ జాబ్ మేళాలు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆహ్వానం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ సంస్థలతో ఒప్పందాల ద్వారా నిర్వహించబడుతున్నా యని డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమాల ద్వారా 400 మందికిపైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. “నిరుద్యోగ నిర్మూలనే మా లక్ష్యం. యువతకు ఉద్యోగం అనేది ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని అందించడంలో మేము భాగస్వాములం కావడం గర్వంగా ఉంది” అని ఆయన పేర్కొన్నారు. ఈ ఉపాధి మేళాల కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఎంపికైన అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ కలలకు దారి చూపిన మంత్రి వాసంశెట్టి సుభాష్, డైరెక్టర్ రామ్ కుమార్, ఆయా బ్యాంకుల ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రన్న పాలనలో ఇంటింటా సంక్షేమమే

### ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



**మండపేట. పెన్ పవర్. జూలై19:** చంద్రన్న పాలనలో ఇంటింటా సంక్షేమమేనని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం మండపేట పట్టణంలోని 26,27,28 వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కూటమి శ్రేణులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు తీరును ప్రజలకు వివరించారు. ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్, వివిధ రకాల వర్గాలకు అందుతున్న పెన్షన్ విధానంపై ప్రజలతో మాట్లాడి వారి నుంచి చంద్రన్న పాలనపై వివరాలు అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఆయా వార్డులలోని ప్రజలతో మమేకమై వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలలో ఉన్న ఉత్సాహాన్ని, సంతోషాన్ని చూసి ప్రజలతో తన ఆనందాన్ని పంచుకున్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలో వాటి వివరాలు కూడా ఎమ్మెల్యే సేకరించారు. కార్యక్రమంలో ఆయా వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూరుగుపూడి డ్వాక్రా యానిమేటర్‌కు 14 రోజులు రిమాండ్



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 19:** కిర్లంపూడి మండలం బూరుపూడి గ్రామానికి చెందిన యానిమేటర్ దుర్గకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు జగ్గంపేట సి ఐ, వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన దుర్గ అనే ఆమె 2022 సంవత్సరంలో స్వయం సహాయ సంఘంలో సహాయకరాలుగా పనిచేస్తూ, 42 గ్రూపులకు ఇన్చార్జిగా ఉంటూ, డ్వాక్రా గ్రూపుల పర్యవేక్షణ, రికార్డుల మెయింటెనెన్స్ వంటి కార్యక్రమా లు చేసేది. ఈ క్రమంలో తన పరిధిలో ఉన్న బూరు గుపూడి గ్రామంలో 12 గ్రూపులకు సంబంధించి 2023 సంవత్సరంలో శ్రీనిధి విషయంలో అనేక ఆవక తవకలకు పాల్పడి 20 లక్షల 25వేల రూపాయలు కాజేసి గ్రామం నుండి పారిపోవడం జరిగింది. దీంతో 24. 05.25 తేదీన దేవి శక్తి గ్రూప్ డ్వాక్రా ప్రెసిడెంట్ కె వీరలక్ష్మి కిర్లంపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో నిందితురాలు దుర్గను పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో కిర్లంపూడి ఎస్సై జి సతీష్, ఉమెన్ కానిస్టేబుల్ గురు శ్రీ, పిసి శివప్రసాద్, అనేక రకాలుగా ప్రయత్నం చేసి అరెస్టు చేసి ప్రత్తిపాడు కోర్టులో హాజరపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

# ఒక్కరోజులో హృదయ స్పందన

### బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సహాయం చేసిన ఎంపీ సానా సతీష్ బాబు

### మానవీయతకు మారు పేరు... ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందన



**కాకినాడ, జూలై 19 పెన్ పవర్:** మానవీయతకు ప్రతిరూపంగా నిలిచారు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఓ కుటుంబానికి ఆరోగ్య పరంగా ఎదురైన సంక్షోభాన్ని ఒక్క రోజులోనే పరిష్కరించుతూ, ప్రజల మనస్సుల్లోకి చేరిపోయారు. కాకినాడలో నివసిస్తున్న శ్రీ వాసంశెట్టి శ్రీనివాస్ అనే గృహనాథుడు ఆకస్మికంగా తీవ్రమైన అనారోగ్యానికి గురై, తక్షణం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ఆపరేషన్‌కు దాదాపు రూ.6 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు తల్లడిల్లిపో యారు. వృద్ధ తల్లితండ్రులు, చిన్నారులు, భార్య అందరూ ఆర్థికంగా పూర్తిగా చేతులెత్తేశారు. అయితే, సాయం కోసం అర్జీ పెట్టేందుకు సానా సతీష్ బాబు గారి బావ గారు నిడదవోలు వీరేంద్ర గారి సూచన మేరకు జరిగిన ప్రజాదర్బార్‌లో కుటుంబం ఎంపీకి మొరపెట్టుకుంది. ఈ దశలో సతీష్ బాబు గారి కార్యాలయ సిబ్బంది వెంటనే స్పందించారు. తక్షణమే ఎంపీ గారి దృష్టికి విషయం తీసుకెళ్ళి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఐదు లక్షల రూపాయల క్రెడిట్ లెటర్ (ఎల్ ఓ సి)ని అదేరోజు ఏర్పాటు చేయించారు. ఈ నిధిని వెంటనే అవసరమైన ఆసుపత్రికి ట్రాన్స్ఫర్ చేయడం ద్వారా బాధితుడికి సర్జరీ అవకాశం కల్పించారు. ఇది కుటుంబానికి ఒక వెలుగు వెలిగినట్లయింది. ఈ సందర్భంగా ఎంపీ సతీష్ బాబు మాట్లాడుతూ: “ప్రజల అవసరాల్లో నాతో ఉన్న పదవి ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉపయోగ పడాలి. అది నా ధ్యేయం. ఒక్కొక్క జీవితం వెనక నిలిచే కుటుంబం కన్నీటి బొట్టు తుడవడం నా బాధ్యతగా భావిస్తున్నాను,” అని చెప్పారు. పలు రాజకీయ, ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, తక్షణ స్పందన, మానవతా దృక్పథం ఈ ఘటనలో స్పష్టంగా కనిపించాయి. బాధిత కుటుంబం తాము ఊహించని వేగంతో జరిగిన సహాయానికి హర్షం వ్యక్తం చేస్తూ, ఎంపీ సతీష్ బాబు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉదంతం ద్వారా ప్రజల్లో తిరిగి విశ్వాసం చిగురించింది %-% నాయకుడు ఒక్క మాటకే స్పందిస్తే, ఒక కుటుంబం ప్రాణాలతో పాటు ఆశను కూడా నిలుపుకోవచ్చని మరోసారి రుజువైంది.

# నిర్వాసితుల సమస్యలపై సి.పి.ఎం.మండల బృదం పర్యటన



**వి. ఆర్.పురం పెన్.పవర్.జూలై.19:** పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న గిరిజనులకు ప్రభుత్వం భూమికు భూమి ఇచ్చారు. ప్రభుత్వం వారు భూమిలలో జామాయిల్ మోళ్ళు తీయడం మరిచారు. వ్యవసాయ భూమిలలో వ్యవసాయ ఎలా చేయాలి అంటూ గిరిజనులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే భూమిలో ఉన్న జామాయిల్ మోళ్ళను తొలగించాలని సి.పి.ఎం. మండల బృదం ప్రభుత్వాన్ని కోరారు. పునరావాస ముంపు గ్రామాల పేరుతో కాలనీలకు వెళ్లినటువంటి నిర్వాసితులకు ప్రభుత్వం సరైన మౌలిక సదుపాయాలు కల్పించక పోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి.పి.యం జిల్లా కమిటీ సభ్యులు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. పునరావాస కాలనీలలో ఉంటున్న బాధితుల అభ్యర్ధన మేరకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాపవరం, కన్నాయి గూడెం, రామ్ గోపాలపురం పునరావాస కాలనీలలో బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకొని కాలనీలు అంతటా తిరుగుతూ వారు చెప్పినటువంటి సమస్యలను పరిశీలించడం జరిగింది. మండల పరిధిలోని దాదాపు 19 గ్రామాలు పోలవరం మొదటి కాంటూరులో ముంపునకు గురవుతున్నాయి. కొల్లూరు గొందూరు, కొటారుగోమ్ము ,శ్రీరామగిరి గ్రామాల నిర్వాసితులకు నెల్లిపాక దగ్గరలో గల రామ్ గోపాల్ పురంలో, తుష్టివారి గూడెం వారికి కాపవరం లో, ములకపల్లి, కల్తునూరు, ఇప్పురు, గ్రామాల వారికి కన్నాయిగూడెంలో ఇసునూరు, రాయిగూడెం వారికి విస్సాపురం, జీడిగుప్ప వారికి కూనవరం మండలం భైరవపట్నంలో పునరావాస కాలనీలు గత ఎనిమిది సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగిందని, ఈ ప్రాంతంలో గోదావరి వరదలు తట్టుకోలేక చాలా కుటుంబాల నిర్వాసితులు తమ తమ పునరావాస కాలనీలోని ఇళ్లకు వెళ్లి నివసిస్తున్నారని కానీ వారి పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసం ఉంటున్నటువంటి కుటుంబాల వారు సిపిఎం పార్టీ బృందంతో మాట్లాడుతూ కాలనీలలోని వీధులన్ని రహదారులు నిర్మాణం బురదమయం అయ్యి ఉన్నాయని. అంగ న్వాడి, పాఠశాల భవనాలు నిర్మాణం పూర్తి కాక కాలనీలలో ఉంటున్నటువంటి పిల్లలందరూ వేరే గ్రామాలకు వెళ్లి చదువుకోవడం తప్పడం లేదని, మా గ్రామాల నిర్వాసితులందరికీ భూమికి భూమి చూపించారు. భూమిలో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా జామాయిల్ మోళ్లతో దర్శనమిస్తున్నాయని ,ప్రతి నెల పెన్షన్ కోసం రేషన్ బియ్యం కోసం విడిచిపెట్టి వెళ్లిన గ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందని పేరుకే ఫ్రీ బియ్యం కానీ వాటిని తెచ్చుకోవడానికి రోజంతా ప్రయాణం దాదాపు 250 రూపాయలు చార్జీల రూపంలో భారం అవుతున్నాయని తెలిపారు. మీ నిర్వాసిత కాలనీల విషయంపై త్వరలోనే జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారిని కలిసి తమ సమస్యలను వివరిస్తామని ప్రభుత్వం ద్వారా నిర్వాసిత కాలనీలో చట్ట ప్రకారం కల్పించే అన్ని రకాల మౌలిక సదుపాయాల కొరకు పోరాడతామని తెలిపారు. ఈ కాలనీల పర్యటన బృందంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ వెట్టి లక్ష్మి, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామమూర్తి, పంకు సత్తిబాబు, గుండుపూడి లక్ష్మణరావు ,కారం సుందరయ్య, శిరపు తాతబాబు, కుంజా కన్నయ్య, ఆత్మకూరి కాంతారావు ,సిహెచ్ సుబ్బారావు, నిర్వాసిత కాలనీల పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పిఏసిఎస్ అధ్యక్షులు రామారెడ్డికి ఘన సత్కారం

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 19:** మండలంలోని జొన్నాడ గ్రామంలో మందుల షాపు శ్రీను గెస్ట్ హౌస్ వద్ద శనివారం పిఏసిఎస్ అధ్యక్షులు, రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మేడపాటి రామారెడ్డిని శుక్రవారం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు తాడి శ్రీనివాస్ రెడ్డి(మందుల షాపు శ్రీను) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ముందుగా ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మేడపాటి రామారెడ్డికి సాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి తమ్మిరెడ్డి, సభ్యులు మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, వెలగల మౌళి ప్రకాష్ రెడ్డి, సత్తి ప్రదీప్ రెడ్డి, పులగం మణికంఠ రెడ్డి, గొలుగూరి మహేష్ రెడ్డి, కర్రీ సూర్య భాస్కర్ రెడ్డి, నాంద్ర సత్యనారాయణ రెడ్డి(దొర), తాడి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి ఇంద్రారెడ్డి, గొలుగూరి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ల ను కలసిన మాచర పిఏసిఎస్ ఛైర్మన్, మెంబర్లు



**మండపేట. పెన్ పవర్.జులై 19:** మాచర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఛైర్మన్ గా నియమితులైన గుర్రాల సత్య తారకృష్ణ శనివారం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు ఆధ్వర్యంలో మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాచర పిఏసిఎస్ ఛైర్మన్, మెంబర్లు మామిడిశెట్టి సూర్యనారాయణ, బడుగు నల్లయ్య లను ఎమ్మెల్యే వేగుళ్ల దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాచర గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నిడమర్రు, పెన్ పవర్ జూలై 19:** ఏలూరు జిల్లా నిడమర్రు మండలం నిడదవోలు గ్రామంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. వీర ప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు అలాగే స్టేషన్ చుట్టుపక్కల చెత్త తొలగించి శుభ్రత చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. పోలీసు సిబ్బంది సైతం చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛతే భద్రతకు పునాది అని ఈ సందర్భంగా ఎస్ఐ వీర ప్రసాద్ అన్నారు.



# డాక్టర్ శ్రీనివాస్‌కు ఘన నివాళులు

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 19:** ఆలమూరు మండలం పినపల్ల పశు వైద్యాధికారి ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరికి జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆలమూరులో శనివారం స్వర్గీయ ఈదల శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన సంస్మరణ సభలో పలువురు అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నివాళ్ళుఅర్పించిన వారిలో జిల్లా పశు సంవర్ధక శాఖ డిహెచ్వొ కె. వెంకట్రావు, తాడేపల్లిగూడెం డిప్యూటీ డైరెక్టర్ ఎల్ కె. సుధాకర్, డీడీ జొన్నాడ సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్స్ ఓ రామకృష్ణ, ఎల్ అనిత, వైద్యాధికారులు మోటూరి రామారావు, భాను ప్రసాద్, విజయ కుమార్, విజయబాబు, సందీప్ రెడ్డి, వీర్రాజు, అక్కి నాయుడు, జివివి సత్యనారాయణ, సాంబమూర్తి, కిషోర్, సూర్యనారాయణమూర్తి, తిరుమల రాజా తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 19 :** పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛత దివాస్' కార్యక్రమం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటితోపాటు బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్ధన మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలలో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ప్రతిజ్ఞ చేయించారు.

## మరిడమ్మకు వెండి వస్తువులు బహుకరణ





**పెద్దాపురం,పెన్‌పవర్,జూలై19:** కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారికి దాతలు వెండి కంఠాభరణం, వెండి కుందులు బహుకరించిన్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. సామర్లకోట పట్టణానికి చెందిన చింతపల్లి సుబ్బారావు, రాధ దంపతులు 2.5 కేజీల వెండి కంఠాభరణం, అలాగే పెద్దాపురం పట్టణానికి చెందిన లంకాడి రాంబాబు, కాంతం దంపతులు 600 గ్రాముల వెండి కుందులు బహుకరించారన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు, దేవస్థానం అర్చకులు దాతలకు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 19:** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకు నేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,48,230, అన్నదాన విరాళాల ద్వారా రూ. 72,997, కేశఖండన ద్వారా రూ. 4240, తులాభారం ద్వారా రూ. 200, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 23,730, స్వామివారి కానుక ద్వారా రూ.1282, మొత్తం రూ. 2,50,679 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల ఐదు వం దల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బాబు షూరిటీ-మోసం గ్యారంటీ సమావేశంలో మాజీ మంత్రి తోట నరసింహం తోట రాంజీ



**కిర్లంపూడి,పెన్ పవర్,జూలై:** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, మోసాలను బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని మాజీ మంత్రి జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ తోట నరసింహం,వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి తోట రాంజీ వైసీపీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం కిర్లంపూడి మండలం వీరవరం తోట నరసింహం స్వగృహంలో బాబు షూటి మోసం గ్యారెంటిపై మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అధికార దాహంతో ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెనగంటి రాజేష్,వైసీపీ నాయకులు తోట బాబ్జి,రామకుర్తి మూర్తి,పాఠంశెట్టి కృష్ణమూర్తి, తోట అయ్యన్న,కరుటూరి శ్రీనివాస్,ఓలేటి రాజేశ్వరరావు,భేరి బాబ్జి,వేగి రామకృష్ణ,పాముల చంటి,అడబాల సుబ్బారాయుడు,రాపేటి శ్రీనివాస్,కర్రి వెంకటరమణమూర్తి,తోట వేణు,పెద్దిరెడ్డి లక్ష్మణ్,అరిశ సత్యనారాయణ, రాసనబోయి న శ్యాం,ఆడారి మహేష్, ఆడారి గంగబాబు, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే పితాని

## పారదర్శకతను కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే చాటిచెప్పిందని ..





**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై 19:** ఏడాది కింద టే రాష్ట్రంలో పాలన బాధ్యతలు చేపట్టిన చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభు త్వం, అభివృద్ధి ప్రయాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తోందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. పెనుగొండ మండలంలోని వడలి సిద్ధాంతం, పెనుగొండ గ్రామాల్లో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిం చిన ఆయన, కూటమి తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలు 95 శాతం పూర్తయ్యాయని, ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. పింఛన్లు ఒక్క సంతకంతో పెంచే ఘనత చంద్రబాబుదేనని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో ఇదే పని చేయడా నికి ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. పి ఫోర్ లక్ష్యం ద్వారా అట్టడుగు వర్గాలను అభివృద్ధిప థంలో నడిపించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. వైసీపీ హయాంలో లిక్కర్ స్కాం, అక్రమ కేసులు, కక్షపూరిత పాలన సర్వసాధారణమైపో యా యని ఆరోపించారు. ఇక కూటమి పాలనలో ప్రజలు స్వేచ్ఛగా ప్రశ్నించగలిగే వాతావరణం నెలకొని ఉందని అన్నారు.అన్నదాతలకు మరికొద్ది రోజుల్లోనే అన్నదాత సుఖీభవ' నిధులు ఖాతాల్లో జమకా నున్నాయని హామీ ఇచ్చారు. జగన్ హయాంలో రోడ్లలో గుంతలు కూడా పూడ్చలేని పరిస్థితి నుం చి, ఇప్పుడు కొత్త రోడ్ల నిర్మాణం దాకా అభివృద్ధి కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, బూత్ ఇన్‌చార్జులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సిపూడి సొసైటీ చైర్మన్‌గా రాయుడు



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 19:** రాజమహేంద్రవరంలో రెస్టారెంట్ల యాజమాన్య రంగంలో విశేష గుర్తింపు పొందిన రాయుడు శంఖు (లక్ష్మీ కేఫ్, ఆర్వి రెస్టారెంట్ వంటి వాటి అధినేత) కుటుంబం తమ స్వగ్రామమైన ఆలమూరు మండలంలోని నర్సిపూడిలో సహకార సంఘానికి పదవులు చేపడుతూ వస్తున్నారు. ఈ సహకార సంఘానికి 2005లో రాయుడు శంఖు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. అయితే 2013 ఎన్నికల్లో స్థానికులలో పట్టుదలలు పెరిగి ఏకగ్రీవం నుంచి తప్పనిసరై రసవత్తరంగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. దీంతో జిల్లాలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో శంఖు ఘన విజయం సాధించారు. అలాగే శిథిలమైన భవనాన్ని తొలగించి, రూ. 40 లక్షలతో అధునాతనంగా రెండు అంతస్తులతో నూతన భవనాన్ని నిర్మించారు. అయితే ఆయన అధ్యక్షులుగా ఉండగానే 2018లో అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన పెద్ద కుమారుడు వెంకటస్వామి(బాబ్జి) కి అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. ముందు నుంచి టిడిపికి నర్సిపూడి గ్రామం నుంచి విలువైన సేవలు అందిస్తూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఈ కుటుంబం అత్యంత సన్నిహితంగా ఉంటూ వస్తుంది. అందుచేత ఈయన సేవలు సద్వినియోగం చేసుకోవడానికి చైర్ పర్సన్ గా బాబ్జికి అవకాశం కల్పించారు. నర్సిపూడి, నవాబుపేట గ్రామాలకు చెందిన ఈ సహకార సంఘం 1,500 మంది సభ్యులతో లాభాలు దిశగా నడుస్తుంది. సుమారు ఐదు కోట్ల రూపాయలు ఈ సొసైటీలో లావాదేవీలు(రుణాలు, ఎరువులు, పురుగుమందుల వ్యాపారాల రూపంలో) జరుగుతున్నాయి. ఆర్థికంగా స్థితిమంతులైన ఈ రాయుడు కుటుంబం వారు సహకార సంఘంలో ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైతులకు సేవలందించడంలో ముందున్నారు. అందుకే ఈ సొసైటీ లాభాల బాటలో పయనిస్తూ పలు సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తూ వస్తోంది. రెండవ సారి చైర్మన్గా బాధ్యతలు చేపట్టనున్న బాబ్జి మాట్లాడుతూ తన తండ్రి శంఖు ఆశీస్సులతో రైతులు ఆదరిస్తున్నారన్నారు. తన తండ్రి శంఖు 13 ఏళ్లపాటు ఈ సొసైటీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ఈ సహకార సంఘంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి, లాకర్ల సదుపాయం కల్పించి, గోల్డ్ లోన్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు బాబ్జి తెలిపారు. అలాగే ఈ త్రీ మెన్ కమిటీలో సభ్యులుగా నర్సిపూడికి చెందిన కండిబోట్ల బాలాజీ(టిడిపి), నవాబుపేటకు చెందిన దడాల కామంతరాజు(జనసేన) ఉన్నారు. దీంతో త్రిసభ్య కమిటీ సభ్యులను రెండు గ్రామాలకు చెందిన పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

## సూపర పాలనకు జోరు పెంచిన తెలుగు తమ్ముళ్లు



**ఎటపాక పెన్ పవర్ జూలై 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో శనివారం రాత్రి తొమ్మిది గంటల వరకు సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కొనసా గించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా తెలుగు యువత నాయకులు నల జాల.శ్రీకాంత్ మాట్లాడుతూ... పంచాయతీ పరిధిలోని 281. 282 బూత్ పరిధిలోని డోర్ టు డోర్ తిరుగుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు చేరుతున్నయా లేదా అనే ఉద్దేశంతో ఆయా పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి సంక్షేమం అభివృద్ధికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేస్తున్నారు, ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ ఏలూరి .వెంకన్న, నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి .రామకృష్ణ నాయుడు, గ్రామ కమిటీ కార్యదర్శి నరేష్ గుప్తా, బూత్ కన్వీనర్ గడేశుల.శ్రీను,బూత్ ఇంచార్జ్ ఏలూరి.రవీంద్రనాథ్ ఠాగూర్,రాయల. ఈశ్వర రావు,గద్దల. ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలి

### డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 19:** ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించవలసిన బాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అన్నారు. జేఈఈ అడ్వాన్స్ పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ముంబై ఐఐటి యూనివర్సిటీలో సీటు సాధించిన ఆలమూరు మండలం సంధిపూడి గ్రామానికి చెందిన తోట వెంకట రాజు ను చల్లా స్వగృహం నందు శనివారం మండల కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇటువంటి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తే వీరు ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఎంతో మేలు చేస్తారని పలువురు కొనియాడారు. కాపు సంఘం ఆధ్వర్యంలో సత్కరించి కాపు సంఘం నాయకులు రూ.32,000లు నగదును ప్రోత్సాహంగా వెంకటరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు రామానుజుల శేషగిరిరావు,అధ్యక్షుడు చల్లా నానాజీ,సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు,జాయింట్ సెక్రటరీ శిరిగినీడి పట్టాభి,నాయకులు చల్లా లక్ష్మిభూషణం,చిన్నం హరిబాబు, అడప శ్రీనివాస్, చల్లా వెంకటేశ్వరరావు, డిపి.రావు, చల్లా ప్రభ, సామంతుల నాని, గంధం మురళి, వెంపల సత్తిబాబు, శ్రీపతి సూర్యనారాయణ, శ్రీపతి వీర్రాజు, గంటా వీర్రాజు,జిన్నా ధనభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరు నడుంబిగించాలి





**కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 19 :** ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వెలుగు ఏపీఎం శంకణం వేదకుమారి పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వెలుగు కార్యాలయం వద్ద చెత్త వేరి వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదకుమారి మాట్లాడుతూ కాలుష్యరహిత సమాజానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కాలుష్య రహిత సమాజానికి తమ వంతు భాగస్వాములం అవుతామని డ్వాక్రా యానిమేటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

### తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్





**ఎటపాక ,పెన్ పవర్, జూలై 19:** ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగంతో సమస్త జీవకోటికి తీరని నష్టం వాటిల్లుతుందని తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా శనివారం మండలంలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ రాజ్య లక్ష్మీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఎస్పీఎం ప్రశాంత్ పాల్గొన్నారు. భాగంగా ప్ల కార్డులతో ఎస్బిఐ, పోస్టు ఆఫీసు మీదుగా ప్రధాన రహదారిపై ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని స్లోగన్ ఇస్తూ అవగాహన కల్పించారు. తపాల శాఖ వద్ద మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్, వెంకట్ లు మాట్లాడుతూ ప్రకృతి లోని అన్నీ జీవులకు ప్లాస్టిక్ తో నష్టం వాటిల్లుతుందన్నారు. మనం స్వప్రయోజనం కోసం ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు మనతో పాటు ఇతర జీవాలకు హాని కలిగిస్తు న్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులు వేరే వాటిని ఉపయోగించలన్నారు. గృహ అవసరాలకు నిత్యం ప్లాస్టిక్ వస్తువులను తీసుకు రావడం పరిపాటిగా మారిందన్నారు. బాధ్యతా యుతంగా వ్యవహరిస్తే ప్లాస్టిక్ మహమ్మారి అంతం అవుతుందన్నారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన చార్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ ఆద్యంతం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సత్య మల్లికా, ఖాసీం, శ్రీనివాసరావు, జ్యోత్స్న, సంధ్య, ప్రసన్న, అప్పాజీ, నాగేంద్రమ్మ, నమ్రత, కృపా, ఇమాన్సి, శివాని, వాసవి, దివ్య, వెంకటలక్ష్మి, శ్రీను, శివ దేవి తదితరులు పాల్గొన్నారు.